आपदा सेवा सदैव सर्वत्र

# పాఠశాల భద్రతా కార్యక్రమం

रा. आ. मो. बल – भारत
NDRF - INDIA
जीवन रक्षा से भी आगे . . .
*Saving Lives & Beyond...*













# పాఠశాల భద్రత

**పరిచయం :-**

పిల్లలు తమ సమయాన్ని ఎక్కువ భాగం పాఠశాలలో గడుపుతారు మరియు వారి భద్రత, సంక్షేమాన్ని నిర్ధారించడంలో సురక్షితమైన పాఠశాలలు చాలా ముఖ్యమైనది విద్యార్థులకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పిస్తుంది. అది వారిని క్రమంగా సాధారణ పరిస్థితులకు తిరిగి రావడానికి సహాయపడుతుంది. అందుకే భద్రమైన పాఠశాల అంశాలపై పని చేయడం అవసరం.




**అగ్ని :-**

అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ఏమి చేయాలి:-

- అలారంని మ్రోగించండి మరియు ప్రిన్సిపాల్ / హెడ్‌మాస్టర్‌కు సమాచారం ఇవ్వండి.
- అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతం నుంచి అందరినీ వెంటనే బయటకు తీసుకురండి.
- అందుబాటులో ఉన్న పరికరాలతో మంటలను ఆర్పడానికి ప్రయత్నించాలి (కేవలం అది సురక్షితమైతేనే).
- ఉద్యోగులు, విద్యార్థులు, సందర్శకులను ఉపకరణాలను తీసుకునే అనుమతి ఇవ్వండి (కేవలం అది సురక్షితమైతేనే)
- అలారం పరిధిలోని ఉద్యోగులు, విద్యార్థులు, సందర్శకులను క్రమబద్ధంగా బయటకు తీసుకురావాలి.
- అన్ని తలుపులు, కిటికీలు మూసివేసి, విద్యుత్ సరఫరాను నిలిపివేయాలి.
- క్లాస్ రూమ్ రోల్ నంబర్ ప్రకారం విద్యార్థులను మరియు సందర్శకులను నిర్ణీత మార్గాల ద్వారా నిర్ణీత సురక్షిత ప్రదేశాలకు తీసుకెళ్లాలి.
- దివ్యాంగులు లేదా ప్రత్యేక అవసరాలు ఉన్న ఉద్యోగులు, విద్యార్థులు మరియు సందర్శకులకు సహాయం చేయాలి.
- విద్యార్థులను గుంపులుగా ఏర్పాటు చేసి, జాబితా ప్రకారం వారి హాజరును నిర్ధారించాలి.
- విద్యార్థుల వెంటనే ఉండి, ఘటన నియంత్రకుడి నుండి వచ్చే తదుపరి సూచనల కోసం వేచి ఉండాలి.

ఈవెంట్ కంట్రోలర్ ద్వార సలహా వచ్చే వరకు ఒకే దగ్గర గుంపులుగా ఉండకండి.

**భూకంపం :-**

మీకు భూమి కంపించిందని అనిపిస్తే, మీ మొదటి స్పందన ఏమైఉండాలి ?

✓ డ్రాప్ – కవర్ – హోల్డ్ ఆన్




- ❖ శాంతంగా ఉండండి. మీరు ఇంట్లో ఉంటే లోపలే ఉండండి. బయట ఉంటే బయటే ఉండండి.
- ❖ మీరు ఇంట్లో లోపలే ఉంటే, భవనం మధ్య భాగంలో గోడకి ఆనుకొని నిలబడండి లేదా బలమైన ఫర్నిచర్ (డెస్క్/టేబుల్) కింద ఆశ్రయం పొందండి.



- ❖ కిటికీలు మరియు బయటి తలుపుల నుంచి దూరంగా ఉండండి.
- ❖ మీరు బయట ఉంటే, విద్యుత్ తీగలు, పడిపోయే వస్తువులు మరియు భవనాల నుంచి దూరంగా ఉండండి.
- ❖ అగ్గిపెట్టెలు, కొవ్వొత్తులు లేదా ఎలాంటి బహిరంగ మంటలను ఉపయోగించవద్దు. విరిగిన గ్యాస్ పైపు లైనును దగ్గరకు నిప్పును తిసుకువెల్లవదు.
- ❖ మీరు కారులో ఉంటే, కారును ఆపి భూకంపం ఆగే వరకు కారులోనే ఉండండి.
- ❖ లిఫ్ట్‌ను ఉపయోగించవద్దు.

భూకంపం తర్వాత ఏమి చేయాలి?

మీకు లేదా ఇతరులకు గాయాలు తగిలాయ లేదా పరిశీలించండి.

- ❖ అవసరమైన వారికి ప్రథమ చికిత్స అందించండి.
- ❖ రేడియో వినండి. అత్యవసర పరిస్థితిలో తప్ప ఎప్పుడూ ఫోన్‌ను ఉపయోగించవద్దు.
- ❖ దెబ్బతిన్న భవనాల నుంచి దూరంగా ఉండండి.
- ❖ విరిగిన అద్దాలు మరియు ప్రమాదకర చెత్త పట్ల జాగ్రత్త వహించండి.
- ❖ మీ పాదాలకు గాయాలు కాకుండా ఉండేందుకు బూట్లు లేదా బలమైన షూ ధరించండి.
- ❖ అత్యవసర ప్రణాళిక లేదా బాధ్యత కలిగిన అధికారుల సూచనలు పాటించండి.
- ❖ భూకంపం తర్వాత కూడా తరచూ చిన్న ప్రకంపనలు (ఆఫ్టర్‌షాక్స్) వచ్చే అవకాశం ఉంటుంది.

**చక్రవాతం / వరదలు:-**

- ➢ చక్రవాత ప్రభావిత ప్రాంతాల్లో ప్రధానాచార్యుడు / పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తమ స్థానిక రాష్ట్ర అధికారులతో సంప్రదించాలి.
- ➢ అత్యవసర సేవలతో సమన్వయం ఏర్పరచాలి మరియు ప్రతి హెచ్చరిక దశ ప్రకారం అవసరమైన చర్యలకు సిద్ధంగా ఉండాలి.
- ➢ వరదలు కొనసాగుతున్నట్లయితే, స్థానిక రాష్ట్ర అత్యవసర సేవలు (SES) మరియు జిల్లా విద్యా కార్యాలయంతో సంప్రదించాలి.
- ➢ పాఠశాల ఇంకా జనంతో నిండి ఉంటే, విద్యార్థులు మరియు సిబ్బంది సురక్షిత ప్రాంతంలోనే ఉన్నారా అని ప్రత్యేకంగా నిర్ధారించాలి.
- ➢ సాధ్యమైనంత వరకు, ఖరీదైన పరికరాలు మరియు ప్రజలను వరద నీటికి దూరంగా ఉండేలా చూడాలి.
- ➢ విద్యుత్ సంబంధిత ప్రమాదాలు పూర్తిగా నివారించబడ్డాయా అని నిర్ధారించండి (అంటే – విద్యుత్ సరఫరా నిలిపివేయడం, ఇది సురక్షితంగా చేయగలిగినప్పుడు మాత్రమే).
- ➢ ఇతరుల భద్రతను చూసుకుంటూ మీరు కూడా సురక్షిత స్థలంలో ఉండాలి.
- ➢ ఎవరూ కూడా వరద నీటిలోకి ప్రవేశించనివ్వకండి.

**కొండచరియలు విరిగి పడటం :-**

- ➢ మీరు తక్షణ ప్రమాదంలో ఉన్నారు
- ➢ .ప్రభావిత ప్రాంతాన్ని వెంటనే ఖాళీ చేయండి.
- ➢ పోలీసులు మరియు అగ్నిమాపక విభాగానికి సమాచారం ఇవ్వండి.

## హెచ్చరిక సంకేతాలు:-

- ✓ స్కూల్ నుంచి అసాధారణ శబ్దాలు వినిపిస్తున్నాయి.
- ✓ గోడలు మరియు నేల వంగి ఉన్నాయి.
- ✓ భవనంలో తలుపులు తరచుగా తెరుచుకుంటున్నాయి.
- ✓ తలుపులు, కిటికీలు కొంతసేపు అత్తుక్కుంటాయి/ఇరుక్కుపోతాయి.
- ✓ ప్రహారి గోడలు, చిన్న సందులు మరియు మెట్లు దూరంగా జరుగుతుంటాయి.

## స్కూల్ టీమ్‌ల పాత్ర:-

సాధారణ విపత్తు పరిస్థితుల్లో అవసరమైన ప్రణాళికలు రూపొందించి అమలు చేయడానికి స్కూల్ విపత్తు నిర్వహణ కమిటీ (SDMC) ఏర్పాటు చేయవచ్చు.

### 1. అవగాహన బృందం: -

- ✓ వివిధ విపత్తుల సమయంలో ఏమి చేయాలి, ఏమి చేయకూడదో పోస్టర్లు, చార్ట్‌లు, సూచన పుస్తకాల మరియు వివిధ నాటకాల ద్వారా తెలియజేయాలి.
- ✓ ప్రజల అవగాహన కోసం ప్రదర్శనలు నిర్వహించాలి

### 2. హెచ్చరిక & సమాచార ప్రసార బృందంঃ .

- ✓ పాఠశాలకు సంభావ్య ముప్పులైన వరదలు, కొండచరియలు విరిగిపడటం, తుఫానులు వంటి వాతావరణ అప్డేట్స్ని టీవీ/రేడియో/ఇంటర్నెట్ నుండి క్రమం తప్పకుండా తెలుసుకోవడం మరియు పర్యవేక్షించడం
- ✓ అత్యవసర పరిస్థితుల్లో, పాఠశాల గంట/సైరన్ మోగించడం ద్వారా లేదా పబ్లిక్ అడ్రస్ సిస్టమ్‌లోని మెసెంజర్ ద్వారా పాఠశాలకు తెలియజేయండి
- ✓ స్కూల్‌లో అత్యవసర సలహాలు/సూచనలను తయారుచేయండి.

### 3- అత్యవసర మార్గదర్శక బృందం: -

- ✓ ప్రమాదం నుండి బయట పద్దక్క ఒక చోట చేరడానికి అవసరమైన బహిరంగ ప్రదేశాన్ని ఎంచుకోండి.
- ✓ ప్రతికూల వాతావరణంలో తరలింపు అవసరమైనప్పుడు ఎంపికలను అభివృద్ధి చేయడంలో ప్రణాళిక కమిటీకి సహాయం చేయడం.

### 4- శోధన మరియు రక్షణ బృందం: -

బాధితులను రక్షించేందుకు బృంద సభ్యులకు క్రమం తప్పకుండా శిక్షణ ఇవ్వడం.

- ✓ ప్రాథమిక చికిత్సలో నైపుణ్యం.
- ✓ ఆపద సమయంలో రక్షణ మరియు శోధన చర్యలు ప్రారంభించడం.
- ✓ గాయపడిన వారి సమాచారాన్ని ప్రాథమిక చికిత్స బృందానికి అందించడం.
- ✓ ఇతర సమస్యల స్థానాల సూచనను ఎస్.డి.ఎం.సి కి ఇవ్వడం.

### 5- ప్రాథమిక చికిత్స బృందం: -

- ✓ ప్రాథమిక చికిత్స సామాగ్రి, అత్యవసర కార్డులు మరియు ఆరోగ్య కార్డులు నవీకరించబడ్డాయని మరియు ఎల్లప్పుడూ పూర్తిగా ఉన్నాయని నిర్ధారించుకోండి.
- ✓ స్కూల్‌లో విద్యార్థులు/సిబ్బంది యొక్క ప్రత్యేక వైద్య అవసరాల గురించి తెలుసుకోండి మరియు పాఠశాలలో కొన్ని మందుల (1-2 రోజుల మందు) నిల్వ ఉండేలా చూసుకోండి మరియు క్రమం తప్పకుండా నవీకరించండి.
- ✓ శోధన కార్యకలాపాల సమయంలో ప్రథమ చికిత్స బృంద సభ్యులను శోధన మరియు రెస్క్యూ బృందాలతో మోహరించడం.
- ✓ తీవ్రంగా గాయపడిన వ్యక్తులను తరలించడంలో సహాయం చేయడం

### 6- అగ్ని భద్రత బృందం: -

- ✓ అగ్నిమాపక పరికరాలు (ఫైర్ ఎక్స్టింగ్విషర్ మొదలైనవి) అందుబాటులో ఉంచడం. వాటి వినియోగంపై సిబ్బందికి శిక్షణ ఇచ్చిఉండాలి.
- ✓ అగ్ని ప్రమాదాలకు కారణమయ్యే రసాయనాలు, గ్యాస్ లీకులు, షార్ట్ సర్క్యూట్ వంటి ప్రమాదాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టడం.

### 7- సైట్ భద్రత బృందం: -

- ✓ ప్రణాళిక కమిటి, పాఠశాలా నిర్వాహకులు మరియు జిల్లా అధికారుల సహకారంతో ఒక ప్రణాళికను సిద్ధం చేసి ఆ ప్రణాళికను తల్లిదండ్రులకు మరియు సిబ్బందికి తెలియజెయండి.
- ✓ అన్ని ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గములను నిర్ధారించడం.

### 8- బస్సు భద్రత బృందం (ప్రతి బస్సుకు): -

- ✓ విద్యార్థులు స్కూల్‌కు రాకపోకల సమయంలో సంబవించే భూకంపం/విపత్తు సంఘటనకు సంబంధించి పాఠశాల నియమాలను అమలు చేయడం.
- ✓ బస్సులు/వాహనాల రాకపోకలకు అనుమతి ఉన్నప్పుడు జాగ్రత్త ముందుకు కదలండి.



# CPR ప్రక్రియ

C — EMSకు ఫోన్ చేయండి

P — CPR చర్యలు చేపట్టండి

R — మళ్లీ ప్రయత్నించండి



సహాయం కోసం గట్టిగా పిలవండి మరియు EMS (108) కు సమాచారం ఇవ్వండి.




రక్త ప్రసరణ, శ్వాస మార్గం మరియు శ్వాసను పరిశీలించండి.





నాడి పనిచేయకపోతే, సరైన స్థలంలో చేతులు ఉంచి CPR ప్రారంభించండి.

## CPR రేట్లు గుర్తుంచుకోండి

**వయోజనులు మరియు పిల్లలు**

ఒత్తిళ్లు: 30 (నిమిషానికి 100 సార్లు)

రక్షణ శ్వాసలు: 2

లోతు: 2 అంగుళాలు



**చిన్న పిల్లలు**

ఒత్తిళ్లు: 30 (నిమిషానికి 100 సార్లు)

రక్షణ శ్వాసలు: 2 (పఫ్)

లోతు: 1.5 అంగుళాలు



**EMS వచ్చే వరకు CPR చక్రాన్ని కొనసాగించండి.**

**జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం**

# రక్తస్రావ నియంత్రణ

## జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం

ఎల్లప్పుడూ వ్యక్తిగత భద్రతా పరికరాలైన లాటెక్స్ గ్లౌజులు వంటివి ధరించాలి.





డ్రెస్సింగ్ వేయడానికి ముందు, గాయాన్ని స్టెరైల్ సెలైన్ లేదా శుభ్రమైన నీటితో శుభ్రం చేయండి.

గాయంపై నేరుగా ఒత్తిడి పెట్టండి.





గాయపడిన భాగాన్ని గుండె స్థాయి కంటే పైకి ఎత్తాలి.

ఒత్తిడి బిందువులు (ప్రెషర్ పాయింట్స్ పై) ఒత్తిడి పెట్టాలి.





క్రిమిసంహారక మందును వాడండి మరియు డ్రెస్సింగ్ వేయండి




# నా పాఠశాల ఎంత సురక్షితం?

## జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం



S

## విపత్తు ప్రమాదాల తగ్గింపు దినోత్సవం

ప్రతి సంవత్సరం నిర్వహించే విపత్తు ప్రమాదాల తగ్గింపు దినోత్సవం విపత్తు ప్రమాద తగ్గింపు గురించి అవగాహన పెంచడానికి మరియు స్థితిస్థాపకతను పెంపొందించడంలో ప్రజలు మరియు ప్రభుత్వాలు చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించడానికి ఉపయోగపడుతుంది.

పాఠశాలల్లో విపత్తు భద్రతపై అవగాహన పెంచడం మరియు పాఠశాలల్లో విపత్తు నిర్వహణ సంసిద్ధతను బలోపేతం చేయడం లక్ష్యంగా జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ (NDMA) మరియు జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (NIDM) అక్టోబర్ 10, 2012న 'పాఠశాల భద్రత'పై జాతీయ దృష్టి దినోత్సవాన్ని (National Focus Day) నిర్వహించాయి.



### పాఠశాల భద్రత ఎందుకు అత్యంత ముఖ్యము ?

ప్రతి సంవత్సరం అనేక మంది పాఠశాల పిల్లలు సహజ మరియు మానవసృష్టి విపత్తుల వల్ల ప్రభావితమవుతున్నారు.

- ✓ 2001: గుజరాత్ భూకంపంలో 971 మంది విద్యార్థులు, 31 మంది ఉపాధ్యాయులు ప్రాణాలు కోల్పోయారు.
- ✓ 2004: కుంభకోణం అగ్ని ప్రమాదంలో 1,884 పాఠశాలలు దగ్ధమయ్యాయి, 94 మంది పిల్లలు మృతి చెందారు.
- ✓ 1997: ఉత్తర ఢిల్లీలో యమునా నదిలో బస్సు పడిపోవడంతో 24 మంది పిల్లలు మృతి చెందారు.
- ✓ 1995: దబ్వాలి అగ్ని ప్రమాదంలో 100 మందికి పైగా పిల్లలు ప్రాణాలు కోల్పోయారు.
- ✓ అందువల్ల నిర్మాణాత్మక మరియు నిర్మాణేతర చర్యల ద్వారా పాఠశాలల బలహీనతలను తగ్గించడం అత్యవసరం.

**పాఠశాల భద్రతా ప్రణాళికలు ఇందులో కీలక పాత్ర పోషిస్తాయి!**

## నా పాఠశాల ఎంత సురక్షితం?

**పాఠశాల భద్రత – ముఖ్య అంశాలు.**

- ❖ విపత్తులపై అవగాహన పెంపొందించడం
- ❖ ప్రమాదాలు, దుర్బలత్వం మరియు ప్రమాదాల అంచనా.
- ❖ నిర్మాణాత్మక మరియు నిర్మాణేతర భద్రత.
- ❖ సౌకర్యాలు మరియు వనరుల గుర్తింపు/మాపింగ్.
- ❖ పాఠశాల విపత్తు నిర్వహణ కమిటీ మరియు టాస్క్ ఫోర్స్ ఏర్పాటు.
- ❖ శోధన మరియు రక్షణ చర్యలు.
- ❖ హెచ్చరిక వ్యవస్థ.
- ❖ పాఠశాల మ్యాప్‌లు, తరలింపు ప్రణాళికలు మరియు సంసిద్ధతా కార్యకలాపాల క్యాలెండర్‌లు.
- ❖ మాక్ డ్రిల్స్ నిర్వహణ.
- ❖ విపత్తుల సమయంలో పిల్లలకు మానసిక సహాయం.
- ❖ దివ్యాంగులు మరియు లింగ ఆధారిత అవసరాలను దృష్టిలో ఉంచడం.
- ❖ పాఠశాల విపత్తు నిర్వహణ ప్రణాళిక మరియు విపత్తు ప్రమాదాల మ్యాపింగ్‌ను క్రమం తప్పకుండా సమీక్షించడం.

దేశవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో పాఠశాల భద్రతా ప్రణాళికలు రూపొందించేందుకు, ముఖ్య అంశాలపై దృష్టి సారించే పాఠశాలలను గుర్తించేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ పథకం కింద ఎంపికైన పాఠశాలలకు బహుమతులు/పురస్కారాలు అందజేయబడతాయి.



# పాఠశాలలను సురక్షితంగా మార్చండి

విపత్తు ఎప్పుడైనా రావచ్చు.
కాబట్టి ఆలస్యం కాకముందే జాగ్రత్తలు తీసుకోండి.

## పాఠశాల భద్రత ఎందుకు అవసరం?

ప్రతి సంవత్సరం భూకంపాలు, వరదలు, అగ్ని ప్రమాదాలు మరియు ఇతర విపత్తుల వల్ల వేలాది పిల్లలు ప్రభావితమవుతారు.

- 1995లో డబ్వాలి (హర్యానా)లో పాఠశాలలో అగ్ని ప్రమాదం జరిగింది. దాదాపు 200 మంది విద్యార్థులు మరణించారు.
- 2001లో భుజ్ భూకంపంలో 971 మంది విద్యార్థులు, 31 మంది ఉపాధ్యాయులు మృతి చెందారు.
- 2004లో కుంభకోణం (తమిళనాడు)లో అగ్ని ప్రమాదంలో 94 మంది పిల్లలు మరణించారు.
  ఢిల్లీలో యమునా నదిలో బస్సు పడిపోవడంతో 24 మంది పిల్లలు మరణించారు.
- 2004 సునామీలో వేలాది మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు మరణించారు, గాయపడ్డారు లేదా ప్రభావితమయ్యారు.
- 2007లో కేరళలో పాఠశాల యాత్ర సమయంలో జరిగిన పడవ ప్రమాదంలో 15 మంది విద్యార్థులు, 3 మంది ఉపాధ్యాయులు మృతి చెందారు.
- ఇందుకోసమే నిర్మాణాత్మక మరియు నిర్మాణేతర చర్యల ద్వారా పాఠశాలల భద్రతను మెరుగుపరచే అవసరం ఉంది
- దుర్బలత్వాన్ని తగ్గించడం తప్పనిసరి అవుతుంది
- పాఠశాల భవనాల పటాలు, తరలింపు ప్రణాళికలు మరియు సంసిద్ధత చర్యల క్యాలెండర్, మాక్ డ్రిల్స్ నిర్వహించడం, విపత్తుల సమయంలో పిల్లలకు మానసిక మద్దత్తు, వైకల్యం మరియు లింగ ఆధారిత ప్రత్యేక అవసరాలను పరిగణలోకి తీసుకోవడం, సమగ్ర పాఠశాల విపత్తు నిర్వహణ ప్రణాళిక కాలానుగుణ సమీక్ష మరియు ఆడిట్ చాల అవసరం.




### పాఠశాల భద్రత - ముఖ్య అంశాలు

- విపత్తులపై అవగాహన పెంపొందించడం.
- ప్రమాదాలు, దుర్బలత్వం  మరియు ప్రమాద స్థాయి అంచనా.
- నిర్మాణాత్మక & నిర్మాణేతర భద్రతా సౌకర్యాలు, మరియు వనరుల మ్యాపింగ్.
- పాఠశాల విపత్తు నిర్వహణ కమిటీలు మరియు కార్య బృందాల ఏర్పాటు మరియు శిక్షణ.
- హెచ్చరిక వ్యవస్థ.

# జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం

## భూకంపం వల్ల కాదు-సరైన ఇంజినీరింగ్ లేని భవనాల వల్లే ఎక్కువ మంది మరణిస్తారు

**భూకంపానికి ముందు:**

- మీ ప్రాంతం భూకంప ప్రభావితమయ్యే ప్రాంతమా కాదా తెలుసుకోండి. మీ ఇంటికి రెట్రోఫిట్టింగ్ (అవసరమైతే) ఉందా అని అంచనా వేయించండి. భారతీయ ప్రమాణాల కోడ్ (IS: 1893–2002) ప్రకారం మీ ఇంటిని భూకంప నిరోధకంగా మార్చేందుకు అర్హత గల సివిల్ ఇంజనీర్ సహాయం తీసుకోండి. (వివరాలు: www.bis.org.in, www.bmtpc.org)
- సులభంగా చేరుకోగల రెండు సురక్షిత ప్రదేశాలను ఎంచుకోండి. అవి ధృడమైన టేబుల్ లేదా డెస్క్ కింద లేదా లోపలి గోడ దగ్గర ఉండవచ్చు. ప్రతి సురక్షిత ప్రదేశంలో నెలకు కనీసం ఒక్కసారి డ్రాప్–కవర్–హోల్డ్ అభ్యాసం చేయండి.
- ఇల్లు, పాఠశాల లేదా కార్యాలయంలో భూకంపంపై ప్రాథమిక భద్రతా జాగ్రత్తలను పంచుకునేందుకు, తెలుసుకునేందుకు సమావేశాలు/సెమినార్లు నిర్వహించండి.
- భూకంపం సమయంలో అవసరమైన వస్తువులతో కూడిన అత్యవసర కిట్ సిద్ధంగా ఉంచండి. ఇందులో కనీసం మూడు రోజులకు సరిపడే భద్రతా, అవసరాలు ఉండాలి. భూకంపాన్ని ముందుగా ఖచ్చితంగా అంచనా వేయడం సాధ్యం కాదు – వదంతులు నమ్మకండి, వ్యాప్తి చేయకండి.





## భూకంపం సమయంలో :-





- శాంతంగా ఉండండి. మీరు ఇంట్లో ఉంటే, కదలకుండా డ్రాప్–కవర్–హోల్డ్ పాటించండి. (మరింత సమాచారం: www.imd.gov.in)
- బయట ఉంటే, భవనాలు, చెట్లు, వీధిదీపాలు, విద్యుత్ తీగల నుంచి దూరంగా బహిరంగా ప్రదేశంలో నిలబడండి. నేలపై కూర్చోండి లేదా పడుకోండి; ప్రకంపనలు ఆగే వరకు అక్కడే ఉండండి.
- వాహనంలో ఉంటే, ఖాళీ ప్రదేశంలో వాహనం ఆపి, సీట్‌బెల్ట్ వేసుకొని ప్రకంపనలు ఆగే వరకు వాహనంలోనే ఉండండి.
- దెబ్బతిన్న వంతెనలు, ఫ్లైఓవర్లు, ర్యాంపులకు దూరంగా ఉంచండి.
- ఎత్తయిన భవనాల్లో ఫైర్ అలారం లేదా స్ప్రింక్లర్లు పని చేస్తాయని ఆశించ వచ్చు. చిన్న మంటలను పరిశీలించి వెంటనే ఆర్పివేయండి. మీరు తరలి వెళ్ళాల్సి వస్తే లిఫ్ట్ ఉపయోగించవద్దు; మెట్ల ద్వారానే వెళ్లండి మరియు నిష్క్రమణకి తొందరపడకండి.
- తీర ప్రాంతంలో ఉంటే, ఎత్తైన ప్రదేశాలకు వెళ్లండి; సునామీ హెచ్చరికలను గమనించండి. (వివరాలు: www.incois.gov.in www.mha.gov.in లో అందుబాటులో ఉన్నాయి.

## భూకంపం తర్వాత :-

- మీకు లేదా ఇతరులకు గాయాలున్నాయా చూడండి. బంధువులు/స్నేహితులకు ఫోన్ చేయడానికి టెలిఫోన్‌ను వాడకండి; కేవలం వైద్య సహాయం కోసం మాత్రమే కాల్ చేయండి. జాగ్రత్తగా ముందుకు సాగండి.
- అత్యవసర సమాచారం, భద్రతా మార్గదర్శకాలకై రేడియో/టీవీ వినండి. (మరింత సమాచారానికై: www.ndma.gov.in, www.nidm.gov.in ని చూడండి
- పడిపోయిన విద్యుత్ తీగలు లేదా లీకైన గ్యాస్ లైన్లకు దూరంగా ఉండండి. ప్రకంపనలు కొనసాగితే ఆఫ్టర్‌షాక్స్ వచ్చే అవకాశం ఉంది.
- దెబ్బతిన్న భవనాలకు దూరంగా ఉండండి. బలమైన ప్రకంపనలు భవనాలకు మరింత నష్టం కలిగించి బలహీన నిర్మాణాలను కూల్చవచ్చు.
- దెబ్బతిన్న ప్రాంతం సమీపంలో బైక్/కారు ఉపయోగించవద్దు.
- భూకంపం తర్వాత కుటుంబ సభ్యులతో కలుసుకునేందుకు ముందుగా ఒక ప్రణాళిక రూపొందించండి. ఇల్లు ఖాళీ చేయాల్సి వస్తే, మీరు ఎక్కడికి వెళ్తున్నారో చెప్పి వెళ్ళండి.
- నష్టం అంచనా వేయించండి. పైకప్పు, బీమ్స్, స్తంభాలు, గోడల్లోని లోతైన పగుళ్లను వెంటనే మరమ్మతు చేయించండి.





# భూకంపం

**DCH-**
**D-Duck**: వంగండి / కూర్చోండి
**C-Cover:** క్రింద ఆశ్రయం పొందండి
**H-Hold:** పట్టుకునే ఉండండి



**D**

మీరు ఎక్కడ ఉన్నా,
మీ చేతులు మరియు మోకాళ్లపై వంగి కూర్చోండి.

**C**

మి తల మరియు మెడను చేతులతో కప్పుకోండి.

ధ్రుఢమైన టేబుల్ కింద కూర్చోండి

లేదా కిటికీలకు దూరంగా,

లోపలి ముఖ్య గోడ దగ్గరకు చేరండి.





**H**

టేబుల్ లేదా ఆశ్రయాన్ని బలంగా పట్టుకోండి.

కంపనం పూర్తిగా ఆగే వరకు

అదే స్థితిలో దాని తో నడవడానికి సిద్ధంగా ఉండండి.

**జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం**

# పాఠశాలల కోసం అగ్ని భద్రతా అభ్యాసాలు నిర్వహించడం.



















NDRF

## సాధారణ అగ్ని భద్రత మరియు రక్షణ సూచనలు

- పాఠశాల కోసం ఒక అగ్ని అత్యవసర ప్రణాళికను సిద్ధం చేయాలి. ప్రతి ఒక్కరికీ దాని గురించి తెలియజేయాలి.
- పాఠశాల సురక్షితంగా ఉండాలంటే ఎప్పుడూ భవన నిర్మాణ నిబంధనలను పాటించాలి.
- అత్యవసర పరిస్థితిలో ఫైర్ అలారం మోగించాలి (మాన్యువల్ అలారం సిస్టమ్ ఉపయోగించడం నేర్చుకోవాలి) మరియు అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అందరికీ సమాచారం ఇవ్వాలి.
- సాధారణ సమయంలో కళ్ళు మూసుకుని కూడా బయటకు వెళ్లే దారిలో నడవడం ప్రాక్టీస్ చేయాలి.
- బయటకు వెళ్లే / తప్పించుకునే మార్గాలను ఎప్పుడూ అడ్డంకులు లేకుండా శుభ్రంగా ఉంచాలి.
- నిల్వ గదులు మరియు పని ప్రదేశాలను చెత్త లేకుండా ఉంచాలి. క్యాంటీన్ సిబ్బంది వంట చేసే సమయంలో ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాలి.
- ఏదైనా అత్యవసర పరిస్థితి కోసం ఎప్పుడూ ప్రాథమిక చికిత్స పెట్టె సిద్ధంగా ఉంచాలి.
- ప్రాథమిక చికిత్స పెట్టెను సులభంగా అందుబాటులో ఉండే చోట ఉంచాలి.
- కిరోసిన్, గ్యాస్ సిలిండర్లు వంటి మండే పదార్థాలను విద్యార్థుల చేతికి అందకుండా ఉంచాలి.
- అగ్ని ప్రమాదం జరిగినప్పుడు వెంటనే విద్యుత్ పరికరాలను బయటకు తీసివేయాలి / ఆపివేయాలి.
- ఏదైనా ప్రమాదకర పరిస్థితి ఉంటే వెంటనే ఎలక్ట్రిషియన్‌కు సమాచారం ఇవ్వాలి.
- అగ్ని మాపక యంత్రాలను పనిచేసే స్థితిలో ఉంచాలి మరియు వాటిని ఉపయోగించడం నేర్చుకోవాలి.
- విద్యార్థులకు అగ్ని భద్రత నియమాలను తప్పనిసరిగా నేర్పాలి.

- భయపడకుండా తరగతుల నుండి బయటకు వెళ్లి ప్రశాంతంగా ఉండండి.

## అగ్ని ప్రమాదం జరిగితే :-

- మీ భద్రతను, మీ స్నేహితుల భద్రతను చూసుకోండి – ప్రశాంతంగా ఉండండి, భయపడకండి.
- అలారం మోగించండి మరియు అందరికీ సమాచారం ఇవ్వండి.
- దగ్గరలో ఉన్న లేదా అత్యవసర నిష్క్రమణ మార్గాన్ని ఉపయోగించండి.
- బయటకు వెళ్తూ అన్ని తలుపులు, కిటికీలు మూసివేయండి.
- మెట్లు ఉపయోగించండి, లిఫ్ట్ ఉపయోగించకండి.
- ఎప్పుడూ నిటారుగా నిలబడకండి; నేలపై వంగి/పడుకుని ముందుకు వెళ్లండి మరియు ముఖాన్ని కప్పుకోండి.
- గట్టిగా కేకలు వేసి అగ్నిమాపక దళం దృష్టిని ఆకర్షించండి.




## ఎవరైనా అగ్నికి గురైతే :-

- వెంటనే ఆగండి, నేలపై పడండి, దొర్లండి. అగ్నిని ఆర్పడానికి నేలపై దొర్లండి.
- ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే వెంటనే అగ్నిమాపక సేవలకు 101 నంబర్‌కు కాల్ చేయండి. ఇది ఉచితం. కాల్ చేసే సమయంలో ఈ విషయాలు గుర్తుంచుకోండి.
- అగ్నిమాపక శాఖకు సమాచారం ఇస్తూ ప్రశాంతంగా ఉండండి.
- కాల్ చేస్తున్న వ్యక్తి పేరు మరియు సరైన చిరునామా చెప్పండి.
- సంప్రదించడానికి ఫోన్ నంబర్ ఇవ్వండి.
- ప్రమాదం ఏ విధమైనదో వివరించండి – అగ్ని ఎలా ఉంది, ఎక్కడ నుంచి మొదలైంది చెప్పండి.
- చుట్టుపక్కల ఉన్న ప్రదేశాల గురించి సమాచారం ఇవ్వండి.
- సంఘటన స్థలానికి చేరుకునేందుకు అత్యంత దగ్గరి, సులభమైన మార్గాన్ని వివరించండి. దీని వల్ల అగ్నిమాపక సిబ్బంది త్వరగా వచ్చి పనిని సమర్థంగా చేయగలుగుతారు.
- అన్ని అత్యవసర సహాయ నంబర్లను ప్రదర్శించండి. అలాగే అన్ని అంతస్తులు మరియు ముఖ్యమైన ప్రదేశాల్లో బయటకు వెళ్లే మార్గ పటాలను ఉంచండి.
- ఎల్లప్పుడూ మిమ్మల్ని, మీ స్నేహితులను మరియు మీ పాఠశాలను సురక్షితంగా ఉంచుకోండి.

# జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (NDRF)

## వరద (Flood)

### చేయవలసినవి



- మీరు వరద ప్రభావిత ప్రాంతంలో ఉంటే, సిమెంట్‌తో ఎత్తుగా మరియు బలంగా ఉన్న ఇల్లు నిర్మించండి.
- కుటుంబ సభ్యులందరికీ అత్యంత సమీప సురక్షిత ఆశ్రయం గురించి ముందే తెలుసుండాలి.
- వరద సమయంలో త్రాగడానికి, మరిగించిన లేదా క్లోరిన్ కలిపిన నీటిని మాత్రమే వాడండి.
- ఆహారాన్ని మూసి ఉంచండి; తేలికపాటి ఆహారం తీసుకోండి.




- విరేచనాలు అయినప్పుడు టీ, గంజి, కొబ్బరి నీరు త్రాగండి.
- వరద సమయంలో సమాచారము, హెచ్చరికలు మరియు సూచనల కోసం రేడియో లేదా టెలివిజన్ని వినండి.
- పొడి ఆహారం, నీరు, మందులు, కొవత్తులు, అగ్గిపెట్టెలు, టార్చ్, కిరోసిన్ మొదలైనవాటితో ఒక అత్యవసర కిట్ సిద్ధంగా ఉంచండి.



- ఇల్లు ఖాళీ చేయాల్సి వస్తే, బట్టలు మరియు విలువైన వస్తువులను పాలిథీన్ / వాటర్‌ప్రూఫ్ బ్యాగ్‌లో పెట్టండి.



- పశువులు, పెంపుడు జంతువులు, యంత్రాలు, వాహనాలు మరియు అవసరమైన వస్తువులను సురక్షిత ప్రదేశాలకు తరలించండి.
- వరద నీటిని లేదా నదిని దాటే ముందు, ముందున్న నేల ధృడంగా ఉందో లేదో తెలుసుకోవడానికి కర్ర/దుంగను ఉపయోగించి పరీక్షించండి.



### చేయకూడనివి



- పిల్లలను వరద నీటికి దగ్గరగా లేదా బయట ఆడనివ్వకండి.
- ఒకవేళ నీటి లోతు తెలియకపోతే వరద నీటిని దాటే ప్రయత్నం చేయకండి.
- వరద నీరు ఇంట్లోకి ప్రవేశించిన వెంటనే అన్ని విద్యుత్ కనెక్షన్లను ఆపివేయండి.
- పూర్తిగా తనిఖీ చేసే వరకు విద్యుత్ పరికరాలను ఉపయోగించవద్దు.
- వరద నీటితో ప్రభావితమైన ఆహారం/ సామగ్రిని వినియోగించవద్దు.
- భయపడకండి మరియు వదంతులను నమ్మకండి.





